మల్లెతీగ
సాహిత్య వేదిక
92464 15150
81255 51051
డోర్ నెం.41-20/3-24
మన్నవవారి వీధి, కృష్ణలంక,
విజయవాడ-520 013.
Email : malleteega@gmail.com
kalimisri@gmail.com

ప్రఖ్యాత రచయిత
**శ్రీ యడ్లపల్లి మోహన్‌రావు** గారికి నమస్కారం!

మీరు రచించిన "సత్యశోధనశక్తిసాధన" గ్రంథ సమీక్షా సమావేశాన్ని విజయవాడలో ఏర్పాటు అవకాశాన్ని మాకు కల్పించినందుకు ముందుగా ధన్యవాదములు.

జూలై 31, 2016 ఆదివారం విజయవాడలోని హోటల్ ఐలాపురం కాన్ఫరెన్స్ హాలులో మీ రచన "సత్యశోధన-శక్తిసాధన" పుస్తకం సమీక్ష జరిగిన సందర్భంగా ఆ పుస్తకం పై సభలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడిన మాటల్లోని కొన్ని ముఖ్యాంశాలను ఇక్కడ పొందుపరుస్తున్నాము.

శతక సాహిత్యం దూరమైన కొద్దీ పిల్లల్లో వ్యక్తిత్వవికాసం తగ్గిపోతోందని, పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులకు పుస్తకాల్లోని విషయాలు నేర్పుతున్నాయి కానీ వ్యక్తిత్వాన్ని నేర్పడం లేదు. అందుకే నేడు వ్యక్తిత్వవికాస శిక్షణా తరగతుల పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతోంది. విద్యార్థులు తప్పుడు దారిలో అతివేగంగా ప్రయాణిస్తున్న ఈ రోజుల్లో మోహన్ రావు గారు రాసిన ఈ "సత్యశోధన-శక్తిసాధన" పుస్తకం మంచి వ్యక్తిత్వవికాసదర్శినిలా విద్యార్థులకు ఉపయోగపడుతుంది. భగవద్గీతలోని భగవంతుడికి, కృష్ణుడికి మధ్య తేడాను తెలియజేసినందుకే మోహన్ రావు గారికి డాక్టరేట్ ఇవ్వొచ్చు.

-డా॥గుమ్మా సాంబశివరావు, భాషా పరిశోధకుడు, లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపల్, విజయవాడ.

మోహన్ రావుగారు రాసిన "సత్యశోధనశక్తిసాధన" పుస్తకంతో పోలిస్తే ఇతర వ్యక్తిత్వ వికాసపుస్తకాలన్నీ కూడా సూర్యుడు ముందు చిరుదీపం లాంటివి. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఇంత మంచి గ్రంథాన్ని రాసే ప్రచురించి ఉచితంగా విద్యార్థులకు అందిస్తూ వారికి జ్ఞానాన్ని పంచుతున్న రచయిత మోహన్ రావు గారికి "భారతరత్న" పురస్కారం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

- అలూరి గౌరీలక్ష్మి, ప్రఖ్యాత రచయిత్రి

మోహన్ రావుగారు రాసిన "సత్యశోధనశక్తిసాధన" పుస్తకం పేరు చూసి ఇదొక ఆధ్యాత్మిక గ్రంథం అనుకుంటారు గానీ ఇది పూర్తిగా విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే ఎన్‌సైక్లోపీడియా గ్రంథం. తప్పకుండా ఈ పుస్తకాన్ని విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టాల్సిన అవసరం వుంది.

-కాటూరు రవీంద్రత్రివిక్రమ్, ప్రఖ్యాత రచయిత

"సత్యశోధనూశక్తిసాధన" పుస్తకం కళాశాల విద్యార్థులకు జ్ఞానప్రధాత గానే కాక స్కూల్స్‌లోనూ, కాలేజీల్లోనూ ముఖ్యంగా బి.ఇ.డి కాలేజీల్లో ఈ సబ్జెక్టు మీద నిరంతర పరిశోధన చేయించాల్సిన అవసరం ఉంది.

- గట్టిం మాణిక్యాలరావు, ప్రఖ్యాత సంఘసేవకులు

ఆ కాలంలో కృష్ణుని భగవద్గీత ఎంత విలువైనదో, "సత్యశోధన-శక్తిసాధన" పుస్తకం ఈ కాలనికి నేటి భగవద్గీతగా నేను భావిస్తున్నాను. భగవద్గీతకు ఏ మాత్రం తీసిపోని జ్ఞానం ఈ పుస్తకంలో పొందుపరిచారు రచయిత మోహన్ రావుగారు.

- వజ్జల కృష్ణమూర్తిశర్మ, ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త, యుఎస్ఏ.

హైస్కూల్ దశనుండే ప్రతి విద్యార్థికి ఈ జ్ఞానాన్ని అందించాలన్నదే వందకు పైగా మేధావులు పాల్గన్న ఈ సభయొక్క ఏకాభిప్రాయము.

కలిమిశ్రీ
**మల్లెతీగ సాహిత్యవేదిక**
**అధ్యక్షులు**

**కలిమిశ్రీ**
**అధ్యక్షులు**
92464 15150

Scanned by CamScanner